మార్మోగిన గోవింద నామస్మరణ

- వైభవంగా తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు
- దాసంగాలతో నైవేద్యం సమర్పించిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన ఆదిశిలాక్షేత్రం

మల్దకల్ డిసెంబర్ 26 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం నుంచే భక్తులు స్వామి వారి దర్శనానికి పోటెత్తారు. భక్తులు తిమ్మప్ప స్వామి గోవిందా అంటూ గోవింద నామస్మరణల మధ్య స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరను పురస్కరించుకొని మండల ప్రజలే కాక వివిధ ప్రాంతాల వారు వచ్చి స్వామివారికి తలనీలాలు సమర్పించి, దాసంగాలు పెట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి రథోత్సవం కనులపండువగా నిర్వహించారు.

పోలీస్ బందోబస్తు..

స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 250మంది సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నట్లు ఎస్సై కల్యాణ్ కుమార్ తెలిపారు. మొత్తం 18మంది ఎస్సైలు, నలుగురు సీఐలు, ఇతర ర్యాంకుల సిబ్బందితో ఆరు రోజుల పాటు బందోబస్తు నిర్వహిస్తామన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న ఎస్పీ

ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం ఎస్పీ రితిరాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రా రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ స్వామి వారి శేషవస్త్రంతో వారిని సత్కరించారు. ఆమెవెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాసులు, ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆదిశిలాక్షేత్రంలో దాసంగాలు పెడుతున్న మహిళ

క్యూలైన్‌లో భక్తుల రద్దీ

అయిజలో ప్రధానర హదారిపైవా హనాలు

మల్దకల్‌కు తరలిన భక్తులు

అయిజ, డిసెంబర్ 26: మల్దకల్‌లో కొలువుదీరిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. మంగళవారం రాత్రి జరిగిన రథోత్సవానికి జోగుళాంబ గద్వాల జిల్లాతోపాటు సమీపంలోని ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు అయిజ మీదుగా మల్దకల్ పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేట్ వాహనాలు, ఎడ్లబండ్లపై భక్తులు మల్దకల్‌కు చేరుకున్నారు. రథోత్సవం అనంతరం జాతరలో వస్తువులను కొనుగోలు చేసుకొని తిరుగుపయనమవుతారు. మల్దకల్ జాతరకు అయిజ మీదుగా వాహనాలు భారీగా తరలివెళ్లడంతో పట్టణంలోని ప్రధాన రహదారి భక్తులతో కిక్కిరిసి పోయాయి.

జాతరకు తరలుతున్న భక్తులు

ధరూర్, డిసెంబర్ 26 : ఆది శిలా క్షేత్రంలోని స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఉత్సవాలకు మండలం నుంచి భక్తులు, భారీగా తరలివెళ్తున్నారు. కుటుంబ సమేతంగా ట్రాక్టర్లు, బొలేరో వాహనాల్లో పిండివంటలు, వంట సామగ్రిని వెంట వేసుకొని జాతరకు బయలు దేరుతున్నారు.

ఎమ్మెల్యే బండ్లను కలిసిన జెడ్పీ ఉద్యోగులు


ఎమ్మెల్యేబండ్లను సన్మానిస్తున్న ఉద్యోగులు

గద్వాల/గద్వాల అర్బన్, డిసెంబర్ 26 : ఉమ్మడి పాలమూరు జిల్లాగా ఉన్న సమయంలో జెడ్పీలో పనిచేస్తూ ప్రస్తుతం ఇతర శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు మంగళవారం జిల్లాకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. వీరితోపాటు మల్దకల్, గట్టు ఎంపీడీవోలు ఎమ్మెల్యేను కలిశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, ఉద్యోగులు చెన్నయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు రమేశ్‌నాయుడు ఉన్నారు. అలాగే ఏబీవీబీ నాయకులు సతీశ్, వెంకటేశ్, నవీన్ ఎమ్మెల్యే బండ్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

వైభవంగా బొడ్రాళ్ల ప్రతిష్ఠ


బొడ్రాళ్ల వద్ద పూజలు చేస్తున్నము న్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, నిర్వాహకులు

అమరచింత, డిసెంబర్ 26 : పట్టణంలో నిర్వహించిన బొడ్రాళ్ల ప్రతిష్ఠ మహోత్సవం పూర్తయి 41రోజులు కావడంతో మంగళవారం కమిటీ నిర్వాహకులు మండల పూజలో భాగంగా వేదపండితులతో అభిషేకాలు, హోమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ కుటుంబ సభ్యులతో కలిసి మహంకాళివీధిలో ప్రతిష్ఠించిన బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన అభిషేకం, హోమాల్లో పాల్గొన్నారు. పట్టణంలో ప్రతిష్ఠించిన పది బొడ్రాళ్ల వద్ద నిర్వాహకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేయగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణమూర్తి, కులసంఘాల నాయకులు, మహిళలు ఉన్నారు.

కనులపండువగా శ్రీనివాసుడి కల్యాణం

ఉత్తనూరులోర థంపైఊ రేగుతున్నధ న్వంతరివే ంకటేశ్వరస్వామి

అయిజ, డిసెంబర్ 26: మండలంలోని ఉత్తనూరులో కొలువుదీరిన ధన్వంతరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీదేవి, భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ధన్వంతరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి మూల విగ్రహంతోపాటు జనార్దనస్వామి, లక్ష్మీదేవికి అభిషేకం నిర్వహించి అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి వేదపండితులు కల్యాణం నిర్వహించారు. కల్యాణాన్ని భక్తులు కనులారా చూసి తన్మయత్వం పొందారు. అనంతరం శ్రీవారు రథంపై ఆశీనులై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

IN THE HIGH COURT OF THE JUDICATURE FOR THE STATE OF TELANGANA AT:: HYDERABAD
S.A.NO. 396 OF 2022
Between:
A. Vimalamma
...Petitioner/ Respondent/Defendant
AND
S. Sharada@Lalitha
...Respondent/Appellant/Plaintiff
PUBLIC NOTICE
S. Sharada@Lalitha, S. Sharada@ Lalitha. W/o. Narasinga Rao, R/o. H.No. 13-23 (New) 13-27 (Old), Gandhichowk, Wanaparthy, Kindly, Take Notice that the Petitioner A. Vimalamma had preferred S.A.No. 396/2022 aggrieved by the decree and the Judgement dated 10-08-2022 of the Principle District Judgement at Wanaparthy On 25-11-2022, the Hon'ble High Court after extensive hearing had been kind enough to suspend the operation of the order dated 10-08-2022. Thereafter, on subsequent dates, the Hon'ble High Court had been extending the interim order granted earlier on 27-12-2023. and the same is still continuing. Please take notice that the said S.A.No. 396/2022 is going to be listed on 27-12-2023.
//BY ORDER OF THE COURT//
Sd/- Nandita Guha,
M.Bharat Simha Reddy,
Advocates
Office at: No. 110, Beside Charms SPA YMCA Complex, SP Road, Sec'bad-03
vreddy3060@gmail.com
Phone: 6305612442, 9436464102

అయ్యప్ప భక్తులకు ముస్లింల అన్నదానం

ఆత్మకూరు, డిసెంబర్ 26 : అయ్యప్ప, శివ మాలాధారణ భక్తులకు ముస్లింలు అన్నదానం నిర్వహించారు. స్థానిక అయ్యప్ప సన్నిధానంలో మాలాధారణ చేసిన స్వాములకు మంగళవారం పట్టణానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు సిరాజుద్దీన్, ఖాజాపాషా, అనీస్ అహ్మద్, లైక్ అహ్మద్ సోదరులు భిక్షను ఏర్పాటుచేశారు. ముందుగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ముస్లింలు అనంతరం స్వాములకు అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వాములు సిరాజుద్దీన్ సోదరులకు ఆశీర్వచనాలు పలికి అయ్యప్పస్వామి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు, గురుస్వామి రఘు, శ్రీనివాసులు, ఎల్లయ్య, దివాకర్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన'నుపక డ్బందీగాని ర్వహించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్

వనపర్తి, డిసెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ప్రజాపాలన కార్యక్రమంపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఈనెల 28నుంచి జనవరి 6 తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని, గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో అవసరమైన అధికార బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు గ్రామ పంచాయతీలు, అలాగే మున్సిపాలిటీల్లోని వార్డులో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు టాం..టాం వేయించాలన్నారు. గ్రామ సభకోసం సిబ్బందిని నియమించాలని, దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మేజర్ పంచాయతీల్లో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్ధిదారులకు తాగునీరు, దరఖాస్తుల స్వీకరణలకు కౌంటర్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, అదనపు రెవెన్యూ కలెక్టర్ తిరుపతిరావు, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నవన పర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పక్కా ప్రణాళిక రూపొందించాలి

గద్వాల, డిసెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, చీర్లశ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ హాల్‌లో ప్రజాపాలన కార్యక్రమం అమలుకు రూపొందించాల్సిన ప్రణాళికపై మంగళవారం సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 28నుంచి జనవరి 6వ తేదీ వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సభ నిర్వహణపై గ్రామాల్లో చాటింపు ద్వారా ప్రచారం చేయాలన్నారు. దరఖాస్తుదారుడికి రసీదు అందించాలని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇన్‌చార్జీలను నియమించాలని, గ్రామ సభల్లో కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలన్నారు. చిన్న గ్రామ పంచాయతీలో ఉదయం సమావేశం, పెద్ద పంచాయతీల్లో ఉదయం, సాయంత్రం రెండు పూటలా సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ సభలు జరిగే ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, తాగునీరు, టెంట్లు, కౌంటర్ల కోసం టేబుళ్లు, స్టేషనరి, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రవి, ఆర్డీవో చంద్రకళ, ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం, తాసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

తిమ్మప్పస్వామికికొ త్తకుండలో దాసంగాలు పెడుతున్న భక్తులు

కట్టకింద తిమ్మప్పస్వామికి దాసంగాలు

అయిజ, డిసెంబర్ 26: పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం స్వయంభూ కట్టకింద తిమ్మప్ప (వేంకటేశ్వరస్వామి) స్వామికి భక్తులు కొత్త ధాన్యం, పచ్చి పులుసుతో కొత్త కుండలో వండి స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా తిమ్మప్ప స్వామికి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అభిషేకం, పుష్పాభిషేకం, అర్చనలు నిర్వహించారు. భక్తులు దాసంగాలు పెట్టడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆలయ ప్రాంగణం జాతరను తలపించింది. ఏటా ఇక్కడ దాసంగాల అనంతరమే మల్దకల్‌లో జరిగే స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే రథోత్సవానికి భక్తులు తరలివెళ్లారు.

వైభవంగా దత్తాత్రేయ జయంతి

అయిజ, డిసెంబర్ 26: పట్టణంలోని అయ్యప్ప, సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతిని మంగళవారం వైభవంగా నిర్వహించారు. దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో కొలువుదీరిన దత్తాత్రేయస్వామికి పంచామృతాభిషేకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించి దత్తాత్రేయ వజ్రకవచం, అష్టోత్తరస్తోత్రం, పారాయణం చేశారు. దత్తాత్రేయ స్వామిని దర్శించుకుంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడి అనుగ్రహం లభిస్తుందని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళాల సేకరణ

అయ్యప్ప, సాయిబాబా ఆలయాలాభివృద్ధికి భక్తుల నుంచి విరాళాలను సేకరించారు. మంగళవారం మల్దకల్ జాతరకు వాహనాల్లో భక్తులు అశేషంగా తరలివెళ్తుండడంతో భక్తుల నుంచి విరివిగా విరాళాలను స్వీకరించారు. ప్రతిఏటా ఆలయాభివృద్ధికి భక్తులు విరాళాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, డిసెంబర్ 26: మున్సిపాలిటీ కేంద్రమైన శాంతి నగర్‌లోని జమ్ములమడుగులో దత్తాత్రేయస్వామి జయంతిని పురస్కరించుకొని దత్త ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాయాకర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైభవంగా ఇరుముడి మహోత్సవం

కేటీదొడ్డి, డిసెంబర్ 26 : మండలంలోని కొండాపురంలో దత్తాత్రేయస్వామి మాలధారులు మంగళవారం ఇరుముడులు కట్టుకొని మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని బండర్‌పల్లిలో వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయానికి బయలుదేరారు. మంగళవారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా అక్కడికి వెళ్లి ఇరుముడులు స్వామి వారికి సమర్పిస్తారని గురుస్వామి శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆడపడుచులు హారతులు పట్టి స్వాములను సాగనంపించారు. కార్యక్రమంలో దత్త స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

కొత్తకోటలో దత్తాత్రేయుడి కల్యాణం

కొత్తకోట, డిసెంబర్ 26 : పట్టణంలోని దత్తాత్రేయుడి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా మంగళవారం దత్రాత్రేయుడి కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, ధూప దీప నైవైద్యం, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న కోటిలింగేశ్వర ఆలయంలో దత్తాత్రేయుడికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఆత్మకూర్ సాయిబాబా మందిరంలో..

ఆత్మకూరు, డిసెంబర్ 26: పట్టణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళవారం దత్తజయంతి మహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచే మందిరంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. సుప్రభాతం, కాకడ హారతి, విఘ్నేశ్వర, నందీశ్వర, దత్తాత్రేయ, సంతాన నాగదేవత, జ్యోతిర్లింగ, శ్రీరాం పరివార్, లక్ష్మీదేవి, షిరిడి సాయి నాథులకు పంచామృత అభిషేకం, చావిడి ఉత్సవాల అనంతరం దత్తయజ్ఞం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య దంపతులు భక్తిశ్రద్ధలతో దత్తయజ్ఞంలో పాల్గొన్నారు. మందిర కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటుచేశారు. సాయంత్రం ధూపహారతి, సాయిభజన, పల్లకీసేవ నిర్వహించారు. మందిర కార్యదర్శి దివాన్జీ ప్రభాకర్‌రావు నేతృత్వంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్, ఉదయ్‌కుమార్‌శెట్టి, నీలేశ్‌శెట్టి పాల్గొన్నారు.

దత్తాత్రేయ ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అవయదానం చేసిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

కొత్తకోట,డిసెంబర్ 26 : మండలంలోని కానాయపల్లి గ్రామానికి చెందిన నక్కల రాములు ఈనెల 15న బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు తలకు గాయం కావడంతో యశోద దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే రాములు బ్రెయిన్ డేడ్ కావడంతో కుటంబ సభ్యుల అంగీకారం మేరకు ఆరుగురికి అవదాయ దానం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అవయవ దానం చేసిన రాము జ్ఞాపకార్థం పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. అనంతరం రాము చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, రఘువర్ధన్‌రెడ్డి, నక్కల శాంతన , హోటల్‌రాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు, కురుమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

గోపాల్‌పేట, డిసెంబర్ 26 : మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన యుగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈపోటీలు ఈ నెల 31 వరకు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం 20 జట్లు పాల్గొననున్నాయి. విజేత జట్లకు మొదటి బహుమతి రూ. 30,016 నగదు, షీల్డ్, రెండో బహుమతి రూ.20,016 నగదు, షీల్డ్ అందజేయనున్నట్లు వారు తెలిపారు. బహుమతు లకు యుగేంధర్‌రెడ్డి దాతగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎస్సై వెంకటేశ్వర్లు, నాయకులు సత్యశీలారెడ్డి, శివన్న, నాగశేషు, బాలయ్య, రాజు, శివ, వెంకటేశ్, చంద్రశేఖర్, బాలయ్య, వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, సుధాకర్‌రావు, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, శంకర్, రమేశ్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట, డిసెంబర్ 26 : మండలంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. శివ లింగానికి ఏకరుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహిం చారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

ఆత్మీయస మ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మదనాపురం, డిసెంబర్ 26 : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1993-94 ఏడాదిలో పదోతరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు మంగళవారం మదనాపురం జెడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు నాగన్న, గోపాల్, సీతమ్మ, సునీతను విద్యార్థులు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ముప్పై ఏండ్ల తర్వాత కూడా తమను గుర్తు పెట్టుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

కొత్తకోట, డిసెంబర్ 26 : యువత క్రీడలపై ఆసక్తి చూపాలని పాస్టర్ జేవీఆర్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని క్రైస్తవ యువకులకు మంగళవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో స్నేహ భావం, క్రీడా స్ఫూర్తి పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల వల్ల యువతలో మానసిక ఉల్లాసం శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడవద్దన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, మిషేక్, ప్రేమదానం, భాస్కర్, ఆనందం, సుందర్‌రాజ్, బోయేజ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794